


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 18-11-2023 సంపుటి : 06 సంచిక : 73 పేజీలు : 8 వెల : రూ 3-00

## చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారు: సీఎం జగన్



ఏలూరు: చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడినే జరిగిందని మండిపడ్డారు.ప్రజలకు మంచి చేసి చంద్రబాబు ఎప్పుడూ సీఎం కాలేదని అన్నారు. తొలిసారి వెన్నుపోటుతో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీతో అధికారంలోకి వచ్చారని ప్రస్తావించారు.త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయన్న సీఎం జగన్.. చంద్రబాబుకు మిగతా సామాజిక వర్గాలపై ఎలాంటి అభిప్రాయం ఉందో గుర్తు తెచ్చుకోవాలని ప్రజలకు సూచించారు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా, బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మేనిఫెస్టోలపై కమిట్‌మెంట్ లేని నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు.ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ తోడేళ్లంతా ఏకమవుతున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. దొంగల ముఠా అంతా ఏకమై ప్రతి ఇంటికి బెంజ్ కారు ఇస్తామంటారు.. నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2014 చంద్రబాబు, పవన్ ఏకమై ఇచ్చిన హామీలు నెరవేర్చారా అని ఆలోచించాలని సూచించారు. తనకు ప్రజా దీవెనలు ఉన్నంత వరకు ఎవరితోనూ పొత్తు పెట్టుకోనని స్పష్టం చేశారు.సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారంభించడంతోపాటు అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు అందజేశారు.చుక్కల భూములు, షరతుల గల పట్టా భూములు, సర్వీస్ ఈనాం భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించడం, భూమి కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూములపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీని సీఎం జగన్ ఈ సభలో ప్రారంభించారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపిస్తూ.. కొత్తగా డీకేటీ పట్టాలను అందిస్తున్నామని తెలిపారు. భూములకు సైతం పరిష్కారం చూపించామని, అసైన్డ్ భూములు, లంక భూములకు భూ హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. భూ తగాదాలకు చూపిస్తూ రికార్డులు అప్‌డేట్ చేస్తున్నామన్నారు. వేలమంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేపడుతున్నామని తెలిపారు.'మొదటి దశలో 18 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. రెండవ దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం.

## భూములు లేని నిరుపేదలకు భూపంపిణీ...



.భూములపై సర్వ హక్కులు కల్పిస్తూ భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు..ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్ ఎస్సీ కార్పొరేషన్ (ఒఖూ) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పిస్తూ భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,24,709 మందికి లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాల భూములను నేడు ఏలూరు జిల్లా నూజివీడులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, నగర మేయర్ బివై.రామయ్య, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ తదితరులుకర్నూలు జిల్లాలో భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు, అసైన్డ్, గ్రామ సర్వీస ) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య హక్కు పత్రాల ద్వారా 22,741 మంది లబ్ధిదారులకు 35,471.245 ఎకరాలు అందజేత

## ఫార్మా కోర్సులకు బైపిసి విభాగం నుండి సీట్ల కేటాయింపు



**ఎపిఇఎపిసెట్ 2023 ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి**
**192 కళాశాలల్లో 141 సీట్లు మినహా మొత్తం సీట్ల భర్తీ**
**తుది జాబితా రానందున క్రీడా కోటా సీట్ల భర్తీ వాయిదా**

విజయవాడ నవంబర్ 17( )ఫార్మసీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ బైపిసి విభా గం నుండి నిర్దేశించిన సీట్ల కేటా యింపును శుక్రవారం పూర్తి చేసి నట్లు ఎపిఇఎపిసెట్ 2023 ప్రవేశాల కన్వీనర్ సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బి ఫార్మాశీ ఫార్మా డి ఫార్మస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి 192 ప్రభుత్వ, ప్రవేటు కళాశాలల్లో 10,423 సీట్లు అందుబాటులో ఉండగా 141 సీట్లుమినహా10,282సీట్లు భర్తీ చేసామన్నారు. బైపిసి స్ట్రీమ్‌కు ఫార్మా కోర్సుల కోసం నమోదైన వారి సంఖ్య 15,456గా ఉందన్నారు. వీరిలో 15,395 మంది అర్హత సాధించగా, 14,832 మందికి తుది ఎంపికలో సీట్లు కేటాయించామని కన్వీనర్ వివరించారు. రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ నుండి తుది మెరిట్ జాబితా రావలసి ఉన్నందున 47 క్రీడల కోటా సీట్లను భర్తీ చేయలేదన్నారు. తుది గడువులోగా వీటిలో కూడావిద్యార్థులనుకేటాయిస్తామనితెలిపారు.ఫార్మాఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి ఒక విశ్వవిద్యాలయ మూడు ప్రవేటు కళాశాలల నుండి 150సీట్లుఉండగా అన్ని భర్తీ చేసామన్నారు. బిఫార్మశీలో 8 విశ్వవిద్యాలయ కళాశాలల్లో 478 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయ్యాయన్నారు. 115 ప్రవేటు కళాశాలల్లో 8288 సీట్లు ఉండగా 8,147 సీట్లకు కేటాయింపులు పూర్తి చేసామని నాగరాణి పేర్కొన్నారు.ఫార్మాడి కోర్సులలో 2 విశ్వ విద్యాలయ కళాశాలల్లో 59 సీట్లు 63 ప్రవేటు కళాశాలల్లో 1448 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయ్యాయన్నారు. ప్రవేశాలు దక్కించుకున్న విద్యార్థులు అయా కళాశాలల్లో 21వ తేదీ లోపు వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉంటుదని ఎపిఇఎపిసెట్ 2023 ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.




హైదరాబాద్,నవంబర్17 మాజీ ఎంపీ విజయశాంతి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. గాంధీభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో విజయశాంతి కాంగ్రెస్‌లో చేరారు. రాములమ్మకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపీ సీటు హామీతో విజయశాంతి హస్తం పార్టీలో చేరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే బీజేపీకి రాజీనామా చేసిన ఆమె గత కొంత కాలంగా కమలం పార్టీలో ఆమె అంటీముట్టనట్టుగా వ్యవహరించారు. అసంతృప్తి నేతలతో రహస్య సమావేశాలు కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంటకస్వామి కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. అదే సమయంలో రాములమ్మ కూడా చెయ్యి పార్టీలోకి వెళ్లిపోతారని ప్రచారం నడిచింది. మొత్తం మీద ఎంపీ సీటు హామీ మేరకు కాంగ్రెస్‌లో చేరినట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు విజయశాంతి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌లో నడుస్తోంది. ప్రధాన పార్టీలతో పాటు ఆయా పార్టీలు క్యాంపెయిన్ ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో విజయశాంతికి కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పగిస్తుందో వేచి చూడాలి. తాజాగా కాంగ్రెస్ మేనిఫెస్టోను కూడా ఖర్గే శుక్రవారం విడుదల చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాములమ్మకు మళ్లీ ప్రచార బాధ్యతలు అప్పగిస్తుందో.. లేదంటే ఇంకెలా ఉపయోగించుకుంటుందో వేచి చూడాలి.భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన ఒక్క రోజునే మాజీ ఎంపీ విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఎన్నికల మేనిఫెస్టో విడుదల కార్యక్రమం కోసం హైదరాబాద్ వచ్చిన మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన బస చేసిన హోటల్ లో విజయశాంతి కలిశారు. అక్కడే పార్టీలో చేరిపోయారు. ఆమె రాహుల్ సమక్షంలో పార్టీలో చేరుతారని అనుకున్నారు. కానీ అధికారికంగా పార్టీ అధ్యక్షుడి సమక్షంలో చేరాలి కాబట్టి ఖర్గే తో కండువా కప్పించుకన్నారు. తర్వాత రాహుల్ గాంధీని కలిసే అవకాశం ఉంది. గతంలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి బీజేపీలోకి వెళ్లారు. కానీ కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా విజయశాంతి బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ కార్యక్రమాల్లో కూడా ఆమె పాల్గొనలేదు. బుధవారం ఈమె బీజేపీకి రాజీనామా చేశారు. మొదట బీజేపీ నుంచే తన రాజకీయ జీవితం ప్రారంభించారు.

## జనసేనతోనే మా పయనం

**వచ్చే ఎన్నికల్లో కలిసే పోటీ చేస్తాం**
**టిడిపితో పొత్తు కేంద్ర కమిటీ చూసుకుంటుంది**
**వైసిపి అవినీతి,అక్రమాలపైనే మా పోరాటం**
**ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి విమర్శ**



నెల్లూరు,నవంబర్17 : ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తు ఇతర అంశాలపై బీజేపీ అగ్రనాయకత్వం ఎన్నికలకు ముందు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. వైసీపీ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురా లు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యా లను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం ...కేసులు పెట్టి వేధించడం దారుణం అని పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులిస్తోందని వెల్లడిం చారు. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ కూడా లేదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని... పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని విమర్శించారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి వెల్లడించారు.జనసేన పార్టీతో కలిసి వెళ్తామని పురందేశ్వరి చెబుతున్నప్పటికీ.. జనేసన పార్టీ మాత్రం ఇప్పటికే టీడీపీతో పొత్తును ఖరారు చేసుకుంది. నియోజకవర్గ స్థాయి వరకూ సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు పార్టీల నేతలు కలిసి పని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే ఎక్కడా బీజేపీని కలుపుకుని పోవాలని అనుకోవడం లేదు. బీజేపీ గురించి పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు కూడా రెండు వర్గాలుగా విడిపోయారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడం లేదు. మొదట జనసేన ఒంటరిగా పోటీ చేయాలని అనుకుంది. కానీ తర్వాత బీజేపీతో పొత్తుల ప్రతిపాదనలు రావడంతో అంగీకరించింది. మొత్తంగా ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తున్నారు.

## మహిళలను ఆర్థికంగా మోసం చేసిన డిఎస్పి మామ కమ్మ వెంకటేశ్వర్లు
## అతనికి కొమ్ము కాస్తున్న ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి యుగంధర్ బాబు





కర్నూలు నవంబర్ 17 విభారె న్యూస్.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధిత మహిళలకు అండగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకుంది. కర్నూలు నందలి స్థానిక ధర్నా చౌక్ నందు కమ్మ వెంకటేశ్వర్లు మోసానికి బలైన కురువ సుగుణమ్మ ,లక్ష్మి లకు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, వీరితో పాటు బీసీ సంఘాలు, మహిళా సంఘాలు బాధితులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ రాష్ట్ర అధ్యక్షులు నంది విజయలక్ష్మిమాట్లాడుతూ డిఎస్పి యుగంధర్ బాబు అండతో మహిళలను ఆర్థికంగా మోసం చేస్తున్నటువంటి కమ్మ వెంకటేశ్వర్లు అతనికి కొమ్ము కాస్తున్న డిఎస్పి యుగంధర్ బాబులపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి బాధిత మహిళలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. డీఎస్పీ యుగంధర్ బాబు సర్వీస్ రిజిస్టర్ ని ఒకసారి చెక్ చేస్తే అతను పనిచేసిన ప్రతి చోటా ఎలాంటి చర్యలకు పాల్పడ్డారో గమనిస్తే తెలుస్తుంది అని ఆమె అన్నారు. స్థానిక కలెక్టరేట్ ధర్నాలో ఒక మహిళను ఇష్టం వచ్చినట్లు దూషించిన సంఘటనను మహిళలు ఇంకా మర్చిపోలేదని, అలాగే పాణ్యంలో పనిచేస్తున్న సందర్భంలో ఒక దళిత కానిస్టేబుల్ పై దాడి చేసిన విషయం,అతను ప్రవర్తించిన తీరు అప్పటి యస్.పి సీతారామాంజనేయులు గారి ఆగ్రహానికి గురైన విషయం అందరికీ తెలిసిందేనని ఆమె తెలిపారు. బాధిత మహిళకు ఏదైతే పొలం అమ్ముతానని కమ్మ వెంకటేశ్వర్లు చెప్పాడో అదే పొలాన్ని డిఎస్పీ తన భార్య పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈరోజు బాధిత మహిళ సుగుణమ్మకి మరొక బాధితురాలు లక్ష్మికి అన్యాయం చేశారని, మహిళలను ఆర్థికంగా మోసం చేసి ఆర్థిక నేరాలకు పాల్పడిన డిఎస్పీ యుగంధర్ బాబును తక్షణమే విధులనుంచి తొలగించి ఆపై విచారణ జరిపించాలని ఆమె జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.భాదిత మహిళలకు న్యాయం జరగని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్యవేదిక టీం మరియు కమ్మ వెంకటేశ్వర్లు దగ్గర పొలాన్ని కొన్నటువంటి సుగుణమ్మతో పాటు మిగతా భాగస్తులు బీసీ జనసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేషఫణి కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురువ నాగేష్, బీసీ మహిళా సంఘం నాయకురాలు చంద్రకళ బాయి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనివారం 18-11-2023

## మళ్లీ తెరపైకి గవర్నర్ వ్యవస్థ

తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ సీఎంగా పోరు జరుగుతోంది. ఇటీవల పంజాబ్ గవర్నర్ భన్వరీ లాల్ పురోహిత్ వ్యవహార శైలిపై, అక్కడి ఆప్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గవర్నర్ పురోహిత పలు కీలక బిల్లులకు ఆమోదం తెలపడం లేదని సీఎం భగవంత్ మాన్ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్లు నిప్పుతో చెలగాలమాడుతున్నారని మండిపడింది. ఈ కేసు విచారణ సందర్భంగా తమిళనాడు వ్యవహారం కూడా సుప్రీం ముందుకు వచ్చింది. అయితే అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసి వారం రోజుల తర్వాత తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి 10 బిల్లులను తిప్పిపంపడం మరోసారి వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే ఆ రాష్ట్రంలో గవర్నర్ రవికి, సీఎం స్టాలిన్ అతని పార్టీ డీఎంకేకి పొసగడం లేదు. చాలా సందర్భాల్లో డీఎంకే పార్టీ కార్యకర్తలు గవర్నర్‌కి వ్యతిరేకంగా పలు ప్రాంతాల్లో పోస్టర్లను అంటించారు. గవర్నర్ రవి బిల్లులను వాపస్ చేసిన కొన్ని గంటకే తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ ఎం. అప్పావు శనివారం ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే ఈ బిల్లులను మరోసారి గవర్నర్‌కి డీఎంకే ప్రభుత్వం తిప్పిపంపాలని భావిస్తున్నట్లు సమచారం. ఇది జరిగితే గవర్నర్ తప్పనిసరిగా సంతకం చేయాల్సి వస్తుంది. బీజేపీ నియమించిన గవర్నర్ ఉద్దేశపూర్వకంగానే ఈ బిల్లల క్లియరెన్స్ లో జాప్యం చేస్తున్నాడని అధికార డీఎంకే పార్టీ ఆరోపిస్తోంది. ఇది ఎన్నికైన ప్రభుత్వాన్ని అణగదొక్కడం అని చెబుతోంది. బిల్లులను తిప్పి పంపండం ద్వారా ఉద్దేశపూర్వకంగానే ప్రజల అభిప్టాన్ని గవర్నర్ దెబ్బతీస్తాయని డీఎంకే ఆరోపిస్తోంది. యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించే గవర్నర్ అధికారాన్ని డీఎంకే ప్రశ్నిస్తోంది. గవర్నర్ రవి గతంలో నీట్ పరీక్ష మినహాయింపు బిల్లును వాపస్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించిన తర్వాత మాత్రమే దానిని భారత రాష్ట్రపతికి పంపారు. ఆన్ లైన్ గేమింగ్ నిషేధం కోరుతూ వచ్చిన బిల్లుపై కూడా ఇదే వైఖరి అవలంభించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వాలను తమ పాలనా విధులను నిర్వర్తించనీయకుండా అడ్డుపడుతున్న గవర్నర్ల తీరును రాజ్యాంగపరంగా ఎదుర్కొనేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసి రావడం బిజెపి పాలనలో భారత ఫెడరల్ వ్యవస్థకు పట్టిన దుర్గతిగా భావించవచ్చు. తమ రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను ఏళ్లతరబడి ఆమోదించకుండా నిలిపివేసిన గవర్నర్ల వైఖరిపై పంజాబ్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. బిల్లులపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను ఆదేశించలేమన్న కేరళ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ బుధవారం ఆ రాష్ట్ర ప్రభుత్వం మరో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. గవర్నర్ పరిశీలనకు పంపిన వాటిలో మూడు బిల్లులు ఇప్పటికే రెండేళ్లు పూర్తి కాగా మరో మూడు బిల్లులపై ఏడాదికి పైగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 12 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ రవి ఆమోదం తెలపకుండా అడ్డుకున్నారు. పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ ఏడు బిల్లుల్ని పెండింగ్‌లో పెట్టారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ద్రవ్య బిల్లులు మినహా మిగతావాటిని నిలుపుదల (విత్‌హోల్డ్) చేయడం, లేదా రాష్ట్రపతికి పంపడం చేయవచ్చు. నిలుపుదల చేస్తే ఏవైనా సెక్షన్లను సవరించడం గురించి లేదా బిల్లు మొత్తాన్ని పున:పరిశీలించాలంటూ వీలైనంత త్వరగా శాసనసభకు పంపాలి. శాసన సభ అదే బిల్లును తిరిగి ఆమోదించి పంపితే గవర్నర్ తప్పక ఆమోదముద్ర వేయాలని ఈ ఆర్టికల్ స్పష్టంగా పేర్కొంది. అంటే ప్రజల చేత ఎన్నికైన శాసనసభ చేసిన బిల్లులను చట్ట రూపం దాల్చకుండా చేసే హక్కు, అధికారం గవర్నర్‌కు లేవని రాజ్యాంగం తేల్చి చెప్పింది. తెలంగాణ గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు, ఆర్టికల్ 200ని ప్రస్తావించింది. 'సాధ్యమైనంత త్వరగా' అనేది రాజ్యాంగపరంగా చాలా ముఖ్యమైనదనీ, రాజ్యాంగబద్ధంగా ఉన్నవారు ఆ విషయాన్ని మరచిపోకూడదని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయం తెలిసిందే. బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో గవర్నర్ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం వల్ల శాసనసభకు, ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించే గవర్నర్లకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 రక్షణకు అర్హత లేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. పంజాబ్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాల కేసు విచారణ సందర్భంగా గవర్నర్లు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కారంటూ భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్య ఎంతో అర్థవంతమైనది.. శాసన, పరిపాలన, న్యాయ వ్యవస్థల మధ్య అధికార పరిధులను రాజ్యాంగమే స్పష్టంగా నిర్దేశించింది. వాటి మధ్యగల లక్ష్మణ రేఖను ఉల్లంఘిస్తే సరి చేయవలసిన విద్యుక్త ధర్మం న్యాయ వ్యవస్థపైనే ఉంది. ఆ ధర్మాన్ని సర్వోన్నత న్యాయస్థానం నిర్వర్తిస్తుందని విశ్వసిద్దాం.

## రద్దు చేసిన 27 పథకాలు వెంటనేఅమలు చేయాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 17 భారతీయ జనతా పార్టీ డోన్‌రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు గౌరవనీయులు పురందేశ్వరి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గౌరవనీయులు గుడిసె దేవానంద్ మరియు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరవనీయులు బైరెడ్డి శబరి సూచన మేరకు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భరణి రమేష్ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా బిక్షాటన కార్యక్రమము 17-11-2023 తేదీన ఉదయం 10:30ం. కి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించాము,రద్దు చేసినటువంటి 27 సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ, ఎస్సీలపైన జరుగుతున్న దాడులను ఖండిస్తూ ,ఎస్సీ,ఎస్టీ,బి సీ, మైనార్టీ కార్పొరేషన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం స్వాహా చేసినందువల్ల స్తానిక ఎమ్మెల్యే మరియు ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ బుగ్గ రాజారెడ్డి ఇంటి ముందు బిక్షాటన నిర్వహించి వారి పిఏ ఉమా మహేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించాము. డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమమును విజయవంతం చేసినందుకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను., ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సందు రమణ అసెంబ్లీ ఇన్చార్జ్ ,రాజశేఖర్ పట్టణ అధ్యక్షులు, రవికుమార్ మండల అధ్యక్షులు, రాఘవేంద్ర చారి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆర్కే రెడ్డి డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ ,దామోదర్ నాయుడు ప్యాపిలి మండల అధ్యక్షులు, బాలకృష్ణ ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు ,కోడి అశోక్ ఓ బి సి మోర్చా కార్యదర్శి ,శివ శంకర్ ఎస్టి మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ ,రమేష్ ప్యాపిలి మండలం ఉపాధ్యక్షులు, దేవేంద్ర ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు, రవి ఏబీవీపీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కవి సమ్మేళనం కార్యక్రమం....






విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- నవంబర్ 17 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నేడు కవిసమ్మేళన కార్యక్రమం జరిగింది. డోన్ గ్రంథాలయ లైబ్రేరియన్ రాధాబాయి, తెలుగు ఉపాధ్యాయులు రాధ,దేవేంద్రప్ప, లీలావతమ్మ,భాను ప్రకాష్ రెడ్డి, ఆదినారాయణ తో పాటు సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, లక్ష్మయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి గ్రంథాల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. దానివల్ల అందరిలో జ్ఞానం పెరిగి, జ్ఞానం భాండాగారాలుగా మారుతారని తెలిపారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరగాలంటే గ్రంథ పఠనం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట రమణ, వెంకట లక్ష్మి, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్,సుభాన్, శ్రీనివాసులు,శివన్న, సురేష్, బాబు, జయసుబ్బారాయుడు, భారతి, ప్రసాద్ రావు, ముని రాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలుపరచాలి... హెచ్. ఆర్.సి.





ఎమ్మిగనూరు టౌన్. నవంబర్ 17 విభారె న్యూస్:-విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని హ్యూమన్ రైట్స్ కమిటీ , రైట్ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ డివిజనల్ అధ్యక్షుడు కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ పాఠశాలలో ఏర్పాటైన కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ మస్తాన్వలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజిత్ కుమార్ మాట్లాడుతూ 2009లో పార్లమెంట్ ఆమోదం పొందిన ఉచిత విద్య నిర్బంధ హక్కు చట్టం ఆర్టికల్ 2 ఏ క్రింద ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉచితంగా విద్యను అందించాల్సి ఉంటుందని అన్నారు. కానీ ఇది పూర్తిగా అమలుకు నోచుకోలేదని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు చట్టం అమ్ములకు కృషి చేయాలని కోరారు. అనంతరం పట్టణ ఎస్ఐ మస్తాన్వలి మాట్లాడుతూ నిరక్షరాస్యత కారణంగా సమాజంలో బాల్యవివాహాలు ఎక్కడైనా జరుగుతున్న విషయాన్ని తమ దృష్టికి తెస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ఎక్కడైనా బాలికలను వేధింపులకు గురిచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీ సభ్యులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అనిశా వలలో ఆర్ టి ఓ ఏవో సువర్ణ కుమారి

### కోటి 55 లక్షల ఆస్తులను స్వాధీనం ఏసీబీ డిఎస్పి వెంకటాద్రి,

కర్నూలు నవంబర్ 17, నంద్యాల జిల్లాలోని ఆర్టీఓ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న అధికారిణి సువర్ణ కుమారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని కర్నూలు జిల్లా ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి తెలిపారు. కర్నూలు లోని సువర్ణ కుమారి ఇంటితో పాటు ఆరు చోట్ల ఏసీబీ అధికారులు రెండు రోజులపాటు సోదాలు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని ఏసీబీ అధికారులు ఆరు బృందాలు గా ఏర్పాడి ఏకకాలంలో గురువారం ఉదయం నుంచి కర్నూలు లో రెండు చోట్ల, నంద్యాల, మార్కాపురం, బనగానపల్లె, హైదరాబాద్ లలో ఏసీబీ డిఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో సోదాలు నిర్వహింరు. ఈసోదాల్లో



కోటి యాభైఐదు లక్షలు విలువ చేసే 8 ఇంటి స్థలాలు, ఒక ఇండ్లు, 9 లక్షల నగదు, బంగారు, వెండి ఆభరణాలను అక్రమ ఆస్తులుగా గుర్తించామని డిఎస్పీ తెలిపారు. సువర్ణ కుమారిని అరెస్ట చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు.

## దేవాలయాలకు ఎమ్మెల్యే విరాళం అందజేత..



కోసిగి,నవంబర్ 17(విభారె న్యూస్) మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఉదారతను చాటుకున్నారు మేజర్ గ్రామ పంచాయతీ కోసిగిలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు పెద్ద మసీదు దగ్గర పీర్ల చావిడి నిర్మాణం కోసం 50 వేల రూపాయలు మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయగా,అలాగే సిద్దప్పపాళెం ఆర్టీసీ బస్టాండ్ వెనుకాల శ్రీ తాయమ్మ దేవాలయం జీర్ణోద్ధరణ పనుల నిమిత్తం ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి 50వేల రూపాయలునాయకులద్వారాఅందజేశారు. ఈసందర్బంగా నాయకులు, ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మండల ఇంచార్జీ పిమురళీమోహన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు,మహంతేష్ స్వామి,షౌఖత్ అలీ,కొరివి నాగరాజు, కాంట్రాక్టు నాగరాజు, అంజి,వడ్డే వీరేష్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుకు ఈవో వివరణ.

కౌతాళం నవంబర్ 17 విభారె న్యూస్.దేవస్థానమునకు సంబంధించి తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుకు గత నాలుగు ఏళ్ల నుండి అనగా 2019-2020 ఆనంద్ హిందూపూర్ వారు రూ.1,90,00,000/- 2020-2021 నందు కోవిడ్ కారణంగా దేవస్థానం కొద్ది రోజులు మూసివేయడం వలన కొవిడ్ నిబంధనలు అనుసరించి కొద్ది రోజులు పరిమిత సంఖ్యలో భక్తులకు దర్శనం కల్పించటకు దేవాలయం తెరిచిన సందర్భాలలో దేవస్థానం వారే సేకరించిన తలనీలాలకు బహిరంగ వేలం నిర్వహించగా బహిరంగ వేలంలో రాజు, హిందూపూర్ వారు ఒక కేజీ రూ,10,000/- ప్రకారం పాడుకొనియున్నారు. 2021-2023 కు యాదగిరి, చీమకుర్తి వారు రూ.1,45,17,000/- కు పాడుకొనియున్నారు. 2022-2023 కు యాదగిరి, చీమకుర్తి వారికి శ్రీయుత కమిషనర్ వారు కాలపరిమితి పొడగిస్తూ రూ.1,59,68,700/- లు చెల్లించుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. 2023-2024 కు రాజు, హిందూపూర్ వారు రూ.1,63,80,000/- లకు పాడుకొనియున్నారు. పై తెలిపిన టెండర్లు అన్ని కూడా బహిరంగ వేలం, ఆన్లైన్, సీల్డ్ టెండర్ మూడు రకాలుగా నిర్వహించబడును వెలములు జరుగు సమయము నందు కర్నూల్ జిల్లా కార్యాలయం నుండి పర్యవేక్షణాధికారి వారు, దేవస్థానం పాలక మండలి వారు, పోలీస్ శాఖ వారు, గ్రామ పెద్దలు వారి సమక్షంలో పారదర్శకంగా జరిగాయి. ఈ విషయంలో తెలియక కొద్ది మంది తప్పుగా చెప్పుచున్నారు. ఉన్న విషయము తెలియజేయడమైనది.

## మెయింటెనెన్స్ కొరకు ప్రజలు సహకరించాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 17 శనివారం 18.11.23 జగదుర్తి సబ్ స్టేషన్ మెంటెనెన్స్ కారణంగా మధ్యాహ్నం 1:00 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మరియు ఇండస్ట్రియల్ ప్రాంతాలలో కరెంటు ఉండదని అలాగే రైతులకు ఇచ్చే త్రీఫేస్ కరెంటు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఇవ్వడం జరుగుతుందని మరియు మల్కాపురం 33 కెవి ఫీడర్ మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లైన్ మెయింటెనెన్స్ కారణంగా సబ్ స్టేషన్ కి మరియు యూ. కొత్తపల్లి సబ్ స్టేషన్ లో కూడా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు మెంటెనెన్స్ ఉంటుందని ఈ కారణంగా కొత్తపల్లి ఇండస్ట్రియల్, కొండపేట ప్రాంతాలలో కరెంటు ఉండదని ఏ.ఈ నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వందే భారత్ డోన్ లో ఆపాలి....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 17 శుక్రవారం డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ కు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కి కాచిగూడ నుంచి బెంగళూరుకి వెళ్లే వందే భారత్ ఎక్స్ప్రెస్‌రైలును డోన్ నందురిజర్వేషన్ , స్టాపింగ్ సౌకర్యం కల్పించవలసిందిగా డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికె హరికిషన్ రైల్వే జనరల్ మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు.



# సుబ్బరామిరెడ్డి కంపెనీలు దివాళా...?

విశాఖపట్టణం, నవంబర్ 17, టి.సుబ్బిరామిరెడ్డి.. తెలుగు నాట పరిచయం అక్కర్లేని పేరు. జాతీయ స్థాయిలో సైతం సినీ, రాజకీయ రంగాల్లో ఆయనది ప్రత్యేక స్థానం.ఆయన పొలిటికల్, సినీ సెలబ్రిటీలకు ఇచ్చే పార్టీలు అత్యంత ఖరీదైనవి. విశాఖ బీచ్ లో శివలింగాలతో చేసే అర్చనలు ఓ రేంజ్ లో ఉండేవి. అంతటి దర్పం కలిగిన సుబ్బిరామిరెడ్డి అనూహ్యంగా కింద పడిపోయారు. ఆర్థికంగా చితికిపోయినట్లు కథనాలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.అప్పటికి,ఇప్పటికీ కాంగ్రెస్ లో ఉన్న నేతల్లో సుబ్బిరామిరెడ్డి ఒకరు. గాంధీ కుటుంబంతో మంచి అనుబంధమే ఉంది. అదే చనువుతో రాజ్యసభ సభ్యుడిగా సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఆపై కేంద్ర మంత్రిని కూడా చేసింది. స్వతహాగా పారిశ్రామికవేత్త అయిన సుబ్బిరామిరెడ్డిసేవా కార్యక్రమాల్లో సైతం ముందుండేవారు. సినీ రంగానికి దగ్గరగా గడిపేవారు. టాలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా అందరికీ సుపరిచితులు. సుబ్బిరామి రెడ్డికి సంబంధించి ఈవెంట్ అంటే దానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉండేది. సెలబ్రిటీలు ఆసక్తి చూపేవారు. ఇక ఆయన నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా ఉన్న పేరు మోసిన స్వామీజీలు హాజరయ్యేవారు. అయితే అంతటి ఆర్థిక స్థితిమంతుడైన సుబ్బిరామిరెడ్డి.. ఇప్పుడు ఇబ్బందుల్లోకి వెళ్లారన్న వార్త ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుతం సుబ్బిరామిరెడ్డి కంపెనీలు దివాలా తీస్తున్నాయన్న వార్త తెలుగు నాట్ హల్ చల్ చేస్తోంది. ముఖ్యంగా ఆయన కుటుంబానికి చెందిన గాయత్రి ప్రాజెక్ట్స్ దాదాపు 6000 కోట్లకు దివాలా పిటిషన్ దాఖలు చేసింది. వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న 6000 కోట్లకు సంబంధించి రుణాలు చెల్లించడం లేదు. దీంతో బ్యాంకులు కంపెనీ లా ట్రిబ్యునల్ లో పిటిషన్ దాఖలు చేశాయి. గతంలో ఇదే అంశం తెరపైకి రాగా.. మొత్తం రుణాలు చెల్లించేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్ సంస్థ అంగీకారం తెలిపింది. కానీ చెల్లింపులు మాత్రం చేయలేదు.బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్ లు అప్పులు ఇచ్చాయి. అయితే దీనికి గాను తనఖాగా పెట్టుకున్న షేర్లను బ్యాంకులు నష్టానికి అమ్ముకోవాల్సి వచ్చింది.అయితే సుబ్బిరామిరెడ్డి కంపెనీలు ఎంత దివాలా తీశాయో.. ఒక్క ఉదాహరణతో తేలిపోతుంది. దివాలా ప్రక్రియ ప్రారంభానికి ముందే కంపెనీ రోల్స్ రాయిస్, ఆస్టన్ మార్టిన్ లాంటి ఖరీదైన ఆరు లగ్జరీ కార్లను అమ్మేసినట్లు పత్రాలు సృష్టించడం విశేషం. అది కూడా తక్కువ ధరకే అమ్మినట్లు తెలుస్తోంది. ఇలా అమ్మిన కార్ల ద్వారా వచ్చిన సొమ్మును కూడా కంపెనీకి జమ చేయలేదు. దీంతో ఎన్సీఎల్టీఈకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై దర్యాప్తునకు సదరు సంస్థ ఆదేశించింది.సుబ్బిరామిరెడ్డి కంపెనీలకు ఈ పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ కంపెనీల్లో సుబ్బిరామిరెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి, కుమారుడు సందీప్ కుమార్ రెడ్డి కీలక స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా 6000 కోట్లు నిరర్థక ఆస్తులుగా ఉన్నాయి. దివాలా ప్రక్రియ కొనసాగితే మాత్రం గాయత్రి ప్రాజెక్ట్స్ ఆస్తులన్నీ బ్యాంకర్లు స్వాధీనం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఎంత చరిత్ర కలిగిన సుబ్బిరామిరెడ్డికి ఈ పరిస్థితి రావడం ఏమిటని చాలామంది బాధపడుతున్నారు.

# సంచలనం రేకెత్తిస్తున్న జనసేన

విజయవాడ, నవంబర్ 17, ఏపీలో విద్యాసంక్షేమానికి పెద్దపీట వేసినట్లు వైసిపి సర్కార్ ఆర్భాటంగా ప్రకటించింది. నాడు నేడు, జగనన్న విద్యా కానుక కిట్లు, అమ్మ ఒడి, మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలతో విద్యాసంక్షేమానికి పాటుపడుతున్నట్లు వైసిపి నేతలు చెప్పుకుంటూ వస్తున్నారు. జనసేన అనుకున్నంత పని చేస్తోంది. వైసీపీ సర్కార్ అవినీతిని బయటపెడుతోంది. గణాంకాలు, రుజువులతో నిరూపిస్తోంది. దీంతో అధికార పార్టీ కలవరపాటుకు గురవుతోంది. గత నాలుగున్నర ఏళ్ల కాలంలో సంక్షేమ పథకాల మాటున జరిగిన అవినీతిని బయటకు తీసే పనిలో జనసేన పడింది. ఈ విషయాన్ని ముందే చెప్పి మరి వైసిపి సర్కార్ అవినీతిని జనసేన బయటపెడుతుండడం విశేషం.ఏపీలో విద్యాసంక్షేమానికి పెద్దపీట వేసినట్లు వైసిపి సర్కార్ ఆర్భాటంగా ప్రకటించింది. నాడు నేడు, జగనన్న విద్యా కానుక కిట్లు, అమ్మ ఒడి, మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలతో విద్యాసంక్షేమానికి పాటుపడుతున్నట్లు వైసిపి నేతలు చెప్పుకుంటూ వస్తున్నారు. అయితే పథకాల మాటున పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని విపక్షాలు ఎప్పటినుంచో ఆరోపణలు చేస్తున్నాయి. కానీ కానీ ప్రభుత్వం పెద్దగా ఖాతరు చేసిన దాఖలాలు లేవు. ఈ తరుణంలో వైసీపీ సర్కార్ దోపిడిని రోజుకి ఒకటి బయట పెడతామని జనసేన ప్రకటించింది. ఆ ప్రకారం బయట పెడుతుండడంతో అధికార పార్టీలో కుదుపు ప్రారంభమైంది. గత రెండు రోజులుగా స్కాముల గురించి ఆధారాలతో సహా బయటపెట్టారు.ముందుగా పాఠశాల విద్యాశాఖలో జరుగుతున్న దోపిడీని బయటపెట్టారు. పిల్లల బూట్లు, బ్యాగు, డ్రెస్ క్లాత్ మెటీరియల్ పేరుతో రూ.120 కోట్ల అవినీతికి పాల్పడినట్లు జనసేన పి ఏ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఢిల్లీలో ఈడి కొన్ని కంపెనీలపై దాడులు చేసినప్పుడు అక్కడి కాంట్రాక్టుల గుట్టు బయటపడిందని.. త్వరలో ఈడి ఇక్కడికి వస్తుందని సంచలన విషయం




బయటపెట్టారు. ఇక ఇండోసోల్ కంపెనీ గురించి చెప్పనక్కర్లేదు. సదరు కంపెనీకి జగన్ సర్కార్ వేల ఎకరాలు కేటాయిస్తున్న వైనం వెనుక ఉన్న కథను జనసేన బయటపెట్టింది.అస్మదీయ కంపెనీల కోసం పారిశ్రామిక విధానాలను సైతం మార్చేశారు. ఈ భూములను నేరుగా సేల్ డిడ్ చేస్తున్నారు. అదంతా అస్మదీయ కంపెనీల కోసం రాయించుకోవడానికి నన్ను విమర్శలు ఎప్పటి నుంచి ఉన్నాయి. దీనిపై స్పష్టమైన ఆధారాలతో జనసేన బయట పెడుతుండడం విశేషం. ప్రభుత్వం మారగానే వీటన్నింటిపై పక్కాగా కేసులు నమోదు చేస్తామని? అధికారుల నుంచి సీఎం జగన్ వరకు ఎవరిని వదిలి ప్రసక్తి లేదని జనసేన చెబుతుండడం అధికార పార్టీలో ఒక రకమైన కలవరం ప్రారంభమైంది. మరో నాలుగు నెలల్లో ఏపీలో అసలు సినిమా ప్రారంభమయ్యే సూచనలు మాత్రం కనిపిస్తున్నాయి. ప్రస్తుతం విపక్ష నేతలపై జగన్ సర్కార్ అక్రమ కేసులు నమోదు చేస్తున్న నేపథ్యంలో.. జనసేన వైసిపి అవినీతిని బయటపెడుతుండడం వైసిపి నేతల్లో ఒక రకమైన భయాందోళన నెలకొంది.

# విద్యాదీవెనలో కొత్త నిబంధనలు

ఒంగోలు, నవంబర్ 17, జగనన్న విద్యాదీవెన పథకంలో సాంకేతికంగా ఎదురవుతున్నసమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కొత్త నిబంధనల్ని అమల్లోకి తీసుకొచ్చింది. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పుల చెల్లింపును గతంలో నేరుగా కాలేజీలకు రీయింబర్స్ చేసేవారు. ఈ విధానంలో విద్యార్థులు కాలేజీలకు రాకపోయినా ఫీజుల చెల్లించడం, లేని విద్యార్థుల పేరుతో లబ్ది పొందుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం పలు నిబంధనలు విధించింది.డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాల్లో ఫీజుల్ని చెల్లిస్తోంది. విద్యార్థుల తల్లి ఖాతాలకు ఇన్నాళ్లు ఫీజులు జమ చేస్తున్నారు. అయితే ఈ విధానంలో సాంకేతికంగా కొన్ని సమస్యలు ఎదరవుతున్నాయి.ఫీజుల రుసుముల్ని కొన్నిసార్లు వ్యక్తిగత అవసరాలకు వాడేసుకోవడం, సకాలంలో కాలేజీలకు ఫీజులు చెల్లించకపోవడం జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. విద్యార్థులు వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసిన డబ్బులు, తల్లుల ఖాతాల్లో పడిన ఫీజుల్ని రకరకాల కారణాలతో కాలేజీలకు చెల్లించడం లేదు.విద్యార్థుల తల్లి పేరిట వ్యక్తిగత రుణాలు, స్వయం సహాయక రుణాలు ఉంటే సదరు ఖాతాలో ఫీజుల కోసం చెల్లించిన డబ్బుల్ని బ్యాంకులు వాటికి మళ్లిస్తున్నట్లు గుర్తించారు. ఆటో డెబిట్ సదుపాయం ఉండటంతో ఫీజు రియింబర్స్‌మెంట్ మొత్తాలను కాలేజీలకు చేరకుండా పోతుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది.జగనన్న విద్యాదీవెన నాలుగో విడత ద్వారా లబ్ధిపొందేందుకు తల్లి, విద్యార్థితో కూడిన నూతన జాయింట్ బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 24వ తేదీలోగా కొత్త ఖాతాలను తెరవాలని విద్యార్ధులకు, కాలేజీ యాజమాన్యాలకు సమాచారం ఇచ్చారు.2022-23 ఆఖరి సంవత్సరం పూర్తయిన అన్ని కేటగిరిల విద్యార్థులు తప్పకుండా జాయింట్ అకౌంట్స్ తెరవాలని సూచించారు. విద్యార్థులను ప్రైమరీ అకౌంట్ హోల్డర్‌గా , తల్లిని సెకండరీ అకౌంట్ హోల్డర్‌గా ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తల్లి మరణిస్తే.. తండ్రి లేదా సంరక్షకుడు రెండో ఖాతాదారునిగా ఉండాలని వివరించారు.ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది విద్యార్థులుంటే.. అందరూ కలిసి ఒకే బ్యాంకు ఖాతా తెరవొచ్చని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ఇంకా ఎక్కువ సంవత్సరాలు చదవాల్సిన విద్యార్థిని ప్రైమరీ అకౌంట్ హోల్డర్‌గా గుర్తించాలని సూచించారు.రాష్ట్రంలోని ఏ బ్యాంకులోనైనా జాయింట్ ఖాతాలు తెరవొచ్చని కొత్త ఖాతాలకు ఏటీఎం, నెట్ బ్యాంకింగ్ వంటి సేవలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ సదుపాయాలు ఉన్న ఖాతాలకు ఏటిఎం, మొబైల్ బ్యాంకింగ్ సేవల్ని నిలిపివేయాలని ఆదేశించారు. బ్యాంకు అకౌంట్లకు చెక్ బుక్‌కు మాత్రమే తీసుకునేందుకు అనుమతి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని రాష్ట్ర స్థాయి బ్యాంకర్లకు కూడా ప్రభుత్వం సమాచారం పంపింది.ప్రభుత్వ పథకాల్లో భాగంగా అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు చెల్లిస్తున్న డబ్బును ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఇతర బకాయిలకు మళ్లించుకోవడంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతుండటంతో నిబంధనలు మార్పులు చేశారు. ఈనెల 28న విద్యాదీవెన నిధులు జమ చేయనున్న నేపథ్యంలో విద్యార్థుల ఫీజులు నేరుగా కాలేజీలకు చెల్లించేలా నిబంధనలు సవరించినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

# పి గన్నవరానికి పోటీ...

కాకినాడ, నవంబర్ 17, మరో 6 నెలల్లో ఎన్నికల నగారా మ్రోగనున్న నేపథ్యంలో ఆశావహులు క్యూ కడుతున్నారు. అయితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రిజర్వుడు స్థానం అయిన పి.గన్నవరంలో అయితే ఈ పోటీ మరింత పెరిగింది. అన్ని పార్టీల నుంచి ఆశావహులు బరిలో మేమున్నామంటే మేమున్నామని తెగ ఆరాటపడుతున్నట్లు తెలుస్తోంది. అధికార వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మరోసారి టికెట్ ఆశిస్తుండగా, అదే వైసీపీ నుంచి చాలా మంది తమ కర్చీఫ్‌లు వేసుకునేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ స్థానం కోసం వైసీపీ నుంచి అమలాపురం ఎంపీ చింతా అనురాధ చాలా ప్రయత్నాలు చేస్తున్నారన్న టాక్ బాగా వినిపిస్తుంది. మరో వైపు సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తుండగా ఇదే నియోజకవర్గంలోని అయినవిల్లి జడ్పీటీసీగా ఉన్న గన్నవరపు శ్రీనివాసరావు కూడా అంతే స్థాయిలో టిక్కెట్టు దక్కించుకునేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. ఇక అమలాపురం నియోజకవర్గానికి చెందిన మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ కూడా అమలాపురంలో అవకాశం రాకుంటే పి.గన్నవరం తనకు ఇవ్వాలన్న ప్రపోజల్ కూడా పెట్టినట్లు తెలుస్తోంది..తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ పొత్తు పెట్టుకుని పోటీలో దిగే అవకాశం ఉన్నా పి.గన్నవరం నియోజకవర్గం నుంచి అటు టీడీపీ, ఇటు జనసేన పార్టీల నుంచి ఆశావహులు మాత్రం తెగ వరుస కడుతున్నారు. టీడీపీ నుంచి నియోజకవర్గ బాద్యతలు స్వర్గీయ జీఎంసీ బాలయోగి తనయుడు గంటి హరీష్ మాధుర్ బాలయోగి పర్యవేక్షిస్తున్నారు. అయితే ఈ నియోజకవర్గానికి ఇంతవరకు ఇంఛార్జిని నియమించకపోగా రాజోలు గనుక జనసేనకు కేటాయిస్తే అక్కడి మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావుకు ఇచ్చే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. ఇక జనసేన నుంచి అయితే ఒక పోలీసు అధికారి తన పదవికి వాలంటీర్ టిటైర్మెంట్ తీసుకుని మరీ బాగా ప్రయత్నాలు చేస్తున్నారట. ఇక మరో ఎన్‌ఆర్ఐ కూడా తనకు కానీ, తన భార్యకు కానీ జనసేన పార్టీ తరఫున టిక్కెట్టు ఇప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అయితే ఇంతకు పి.గన్నవరం నియోజకవర్గం నుంచి టీడీపీ పోటీ చేస్తుందా లేక జనసేన రంగంలోకి దిగుతుందా అన్నది క్లారిటీ లేకపోయినా ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాల్లో బిజీ అయిపోతున్నారు.గెలుపు గుర్రాలకే టిక్కెట్టు ఇస్తారని, ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు సర్వే చేయించి నివేదిక రప్పించుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ సారి ఎన్నికల్లో ఏ మాత్రం రిస్క్ చేయరన్నది నిజం అంటున్నారు పరిశీలకులు.

# జగన్ జిల్లాల పర్యటనలు

గుంటూరు, నవంబర్ 17, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏం చేసామనేది ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ముందుకెళ్తున్నారు సీఎం జగన్. ఎన్నికలకు మరో 5 నెలలు మాత్రమే గడువు ఉండటంతో మరింత దూకుడుగా ముందుకెళ్లేలా సీఎం జగన్ ప్లాన్ చేసుకుంటున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు అధినేతగా తాను కూడా స్పీడ్ పెంచారు. గతం కంటే మరింత దూకుడుగా ముందుకెళుతున్నారు సీఎం జగన్. ఈ నేపథ్యంలోనే జిల్లాల పర్యటనల్లో ముఖ్యమంత్రి ప్రసంగాల్లో అభివృద్ధితో పాటు ప్రతిపక్షాలపై విమర్శల దాడి ఎక్కుపెట్టారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన జిల్లాల పర్యటనల్లో మాటల దాడి పెంచారు. పలు సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేయడం, అభివృద్ధి కార్యక్రమాల కోసం జిల్లాల పర్యటనలకు ముఖ్యమంత్రి వెళ్తున్నారు. ఇలాంటి పర్యటనల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పుకుంటూనే ప్రతిపక్షాల తప్పిదాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. గతంలో కూడా సీఎం జగన్ తన బహిరంగ సభల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలపై విమర్శలు చేసేవారు. కానీ టీడీపీ-జనసేన పొత్తు అధికారికంగా ప్రకటించిన తర్వాత తన విమర్శలకు మరింత పదును పెంచారు.జిల్లాల్లో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం అక్కడ చేసిన అభివృద్ధి, నగదు బదిలీ ద్వారా ప్రజలకు నేరుగా అందించిన సంక్షేమం, మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పదవుల్లో కేటాయింపులు.. ఇలా అన్ని అంశాలను వివరిస్తున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. 2014 లో రెండు పార్టీలు కలిసి పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలు?.ఆ తర్వాత వాటిని అమలు చేయకుండా పక్కన పెట్టేశారని, తిరిగి అధికారం ఇస్తే అదే జరుగుతుందని చెప్పుకొస్తున్నారు జగన్.మరోవైపు టీడీపీ-జనసేన మేనిఫెస్టోపైనా విమర్శలు మొదలు పెట్టారు ముఖ్యమంత్రి జగన్. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారని, ఇప్పుడు ఎలా నమ్ముతారని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పరిస్థితికి, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలకు తన సభల ద్వారా వివరిస్తున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్.ప్రజలతోనే నా పొత్తు?.నేను ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకొను అంటూ సీఎం జగన్ ధైర్యంగా చెబుతున్న మాటలు పార్టీ కేడర్ కి మరింత భరోసా ఇస్తున్నాయని చెబుతున్నారు. టీడీపీ-జనసేన పొత్తు ప్రకటన తర్వాత వైసీపీలోని కొంతమంది నేతలు స్థానిక పరిస్థితులు అంచనా వేసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారికి సీఎం చేస్తున్న కామెంట్స్ మరింత భరోసా ఇస్తున్నాయని అంటున్నారు. తాజాగా మాచర్ల సభలో ముఖ్యమంత్రి చేసిన కామెంట్స్ ద్వారా అభివృద్ధి,సంక్షేమం నినాదాల తో ప్రజల్లోకి వెళ్తున్నారట స్థానిక నాయకులు, రాబోయే రోజుల్లో సీఎం జగన్ మరింత ఎక్కువగా విమర్శల దాడి పెంచేలా ముందుకెళ్తారని పార్టీవర్గాలు చెబుతున్నాయి.వై నాట్ 175 అంటూ తనతో పాటు పార్టీ నేతలను ప్రజాల్లోనే ఉండేలా చూస్తూ ఎన్నికలకు ముందుకెళ్తున్నారు. ఇప్పటికే వివిధ రకాల కార్యక్రమాల ద్వారా పార్టీ కేడర్‌ను ఏడాదిన్నరగా ప్రజల మధ్యలో ఉండేలా చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష, సామాజిక సాధికార యాత్రలు, వై ఏపీ నీడ్స్ జగన్.. ఇలా అనేక కార్యక్రమాలతో ముందుకెళుతున్నారు .తన ప్రభుత్వం వల్ల మంచి జరిగిందని అనిపిస్తేనే మళ్లీ ఓటు వేయండని అడుగుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడంతో పాటు సంక్షేమ పథకాలు సరిగా అందుతున్నాయో లేదో తెలుసుకుంటూ సాగిపోతున్నారు. ఇలా ఎన్నికల వరకూ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్.

# ఉల్లి రైతు కంట కన్నీరే...

కర్నూలు, నవంబర్ 17, అత్యధికంగా ఉల్లిని పండించే కర్నూలు జిల్లా రైతులు మార్కెట్ మాయాజాలంలో విలవిలలాడుతున్నారు. దళారులు రైతుల నుంచి కిలో ఉల్లిని తక్కువ ధరకు కొనుగోలు చేసి రిటైల్ మార్కెట్లో అధిక ధరకు అమ్ముతున్నారు. వ్యాపారులు ఇటు రైతులను, అటు వినియోగదారులను దోచుకుంటున్నారు. ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 38,707 ఎకరాలు కాగా, గతేడాది 59,160 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది 42,162 ఎకరాలకే సాగు పరిమితమైంది. సాగు తగ్గినా రైతులకు గిట్టుబాటు లభించడం లేదు. సాధారణంగా ఆగస్టు నుంచి ఉల్లి పంట మార్కెట్‌కు వస్తుంది. ఈ ఏడాది వర్షాలు సరిగ్గా పడకపోవడంతో సాగు ఆలస్యమైంది. సెప్టెంబర్ నుంచి పంట



మార్కెట్‌కు వస్తోంది.పంట ఆలస్యంగా రావడం, మార్కెట్‌కు వచ్చే పంట తగ్గడంతో కర్నూలు ఉల్లి మార్కెట్‌లో ధర కొంచెం మెరుగ్గానే పలుకుతోంది. రైతు దగ్గర వ్యాపారులు కిలో రూ.30లోపు కొంటున్నారు. రిటైల్ మార్కెట్‌లో రూ.70కు విక్రయిస్తున్నారు. ఉల్లి సీజనైన అక్టోబర్, నవంబర్‌లో గతంలో మార్కెట్‌కు రోజుకు దాదాపు ఆరు వేల క్వింటాళ్లు వచ్చేది. ప్రస్తుతం 2 వేల నుంచి 3 వేల క్వింటాళ్ల మధ్యే వస్తోంది. ప్రస్తుతం కనిష్టంగా రూ.1,201, గరిష్టంగా రూ.4,010, మధ్యస్థంగా రూ.3,231 ధర పలుకుతోంది. ఎక్కువమందికి క్వింటాలుకు రూ.3 వేలు చొప్పున ధర లభిస్తోంది. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో 220 మంది లైసెన్స్‌డ్ వ్యాపారులు ఉన్నారు. వ్యాపారులు సిండికేటై తమకు ఎక్కువ ధర రానీయకుండా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావం వల్ల ఈ ఏడాది మహారాష్ట్రలోనూ ఉల్లి దిగుబడులు తగ్గాయి. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్‌ల్లో మొత్తం 2,22,815 క్వింటాళ్ల ఉల్లి కర్నూలు మార్కెట్‌కు రాగా, ఈ ఏడాది నవంబర్ 14 నాటికి 1,23,444 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది.

# రబీకి సాగు నీటి కష్టమే

రాజమండ్రి, నవంబర్ 17, ఉభయ గోదావరి జిల్లాల్లో రబీకి సాగునీటి లభ్యతపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఓ వైపు ఖరీఫ్‌లో ఎదురైన తీవ్ర వర్షాభావ పరిస్థితులు, మరోవైపు నదిలో నీటిమట్టం గణనీయంగా తగ్గిపోవడం వంటి పరిణామాలు వారికి కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో ఏటా డిసెంబరు 15 నుంచి రబీ పంటల సాగు ప్రారంభం అవుతుంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ కింద 8.96 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఆయకట్టు 4.30 లక్షల ఎకరాలు. డిసెంబరు నుంచి మార్చి వరకు 92 టిఎంసిల నీరు అవసరం. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీలో 2.7 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. గోదావరి ఎగువన రెండు ప్రాజెక్టుల నుంచి నీరు వచ్చే అవకాశం ఉన్నందున 82 టిఎంసిలు రబీకి అందుబాటులో ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అయినా, ఇంకా పది టిఎంసిల కొరత ఏర్పడనుంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు.వంతుల వారీ విధానం అమలు, నీటి వృథాను అరికట్టడం వంట చర్యలు చేపట్టే అవకాశాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది. రబీ పంట గట్టెక్కాలంటే ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటి లభ్యతకు రూ.10 కోట్లు అవసరమని అంచనా వేస్తున్నారు. ఈ నిధులతో పంట, మురుగు కాల్వలకు అడ్డుకట్టలు వేయడం, యంత్రాలతో నీటిని తోడిపోయడం వంటివి చేపట్టాల్సి ఉంటుంది. గతేడాది సాగునీటి సలహా మండలి (ఐఎబి) సమావేశాలు నిర్వహించి కాలువల ఆధునీకరణ, స్లూయిజ్‌లు ఏర్పాటు, డ్రెయిన్ల పూడికతీత పనులకు సుమారు రూ.60 కోట్లతో అంచనాలను అధికారులు రూపొందించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ నిధులు గుర్రపు డెక్క తొలగింపు, అక్కడక్కడక్కడా కాలువల మరమ్మతులకు వినియోగించి మమ అనిపించారు.

## తలనీలాలకు బహిరంగ వేలం పాట



కౌతాళం మండలం ( విభారె న్యూస్ నవంబర్ 17 ) కౌతాళం మండలంలోని ఉరుకుంద దేవస్థానమునకు సంబంధించి తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుకు గత నాలుగు ఏళ్ల నుండి అనగా 2019-2020 ఆనంద్ హిందూపూర్ 1,90,00,000 పొందారని ఆలయ అధికారిని వాణి శుక్రవారం తెలిపారు. 2020-2021 నందు కోవిడ్ లో దేవస్థానం వారే సేకరించిన తలనీలాలకు బహిరంగ వేలం నిర్వహించగా 2022-2023 కు యాదగిరికి కమిషనర్ కాలపరిమితి పొడిగిన్రూ రూ.1,59,68,700 చెల్లించుటకు ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీ సూర్య దత్త గోరక్షణ శాల గృహప్రవేశ ఆహ్వానం

కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 17 విభారె న్యూస్.శ్రీ సూర్యదత్తగోరక్షణశాలగృహప్రవేశఆహ్వానం. ..(19-11-2023,ఆదివారం సప్తమి) శ్రవణానక్షత్రశుభపుష్కరాంశ మునందు ఉదయం 9-58 ని.. లకు)మన సనాతన హైందవ ధర్మ పరిరక్షణలో భాగంగా వేద శాస్త్రములలో, పురాణముల లో గోమాత గురించి గో సేవ గురించి ఎన్నో విషయాలు చెప్పబడ్డాయి. మన పూర్వీకులు ఎందరో ప్రతినిత్యం గోపూజ, గో ప్రదక్షిణలు చేసుకుని గో గ్రాసమును గోవులకు సమర్పణ చేసుకునేవారు. అందరికీ గోమాత యొక్క అనుగ్రహం లభించాలని శ్రీ సూర్యనారా యణ దేవాలయ ప్రకారము నందు వేద మంత్రోచ్చారణ మధ్య గోశాల గృహప్రవేశం చేయుచున్నాము.భక్తాదులందరూ ఆహ్వానితులే.

## ముఖ్యమంత్రి ఆఫీస్ నందు ఓ.యస్.డి ని కలిసిన బిజెపి నాయకులు..



కర్నూలు నవంబర్ 17 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటిపురంధేశ్వరి ఆదేశాల మేరకు బిజెపి ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ నాయకత్వంలో శుక్రవారం వైఎస్ఆర్ కడప బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో పులివెందులలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో ఉన్న ఓ యస్ డి బిఅనిల్ కుమార్ రెడ్డి ని కలిసి ఎస్సీ కార్పొరేషన్ లలో రద్దు చేసిన 26 పథకాలు వెంటనే అమలు చేయాలని వినతపత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా ఇంచార్జ్ వేల్పులగోపాల్ పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ మహేష్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి నవీన్ సుకాలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాల్లో 4 వ రోజు జెండా ఆవిష్కరించిన ఎన్. రామాంజనేయులు.

ఎమ్మిగనూరు నవంబర్ 17 విభారె న్యూస్.70వ సహకార వారోత్సవాల్లో భాగంగా స్థానిక కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కార్యాలయంలోచైర్మన్యూకె. రాజశేఖర్ ఆధ్వర్యంలో 4వ.రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహకార అధికారిఎన్. రామాంజనేయులు (డీసీవో కర్నూల్ ) సహకార సంఘజెండానుఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు చెన్నకేశవరెడ్డి బ్యాంక్ మంచి అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని, పాలకవర్గం టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్ సహకారముతో బ్యాంకు అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందనిఅతిత్వరలోమొండి బకాయిలు వేలం వేయబడునని సూచనలు ఆదేశాలు ఇచ్చారన్నా రు. ఈ కార్యక్రమంలో శ్రీమతి వై. ఉమాదేవి డివిజనల్ సహకార అధికారి,రమాదేవి సీనియర్ ఇన్స్పెక్టర్ (ఆదోని),రామరాజు సీనియర్ ఇన్స్పెక్టర్ (ఆదోని), వెంకటసుబ్బయ్య సీనియర్ ఇన్స్పెక్టర్ (ఆదోని), బ్యాంక్ సీఈవో గంగాధర్,డైరెక్టర్లు చాంద్ షేక్ వడ్డే రంగన్న బుట్టా శ్రీరామ్, రజాక్, మహానందయ్య శెట్టి, బుడ్డప్ప ,పల్లవి రాజశేఖర్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి.. సిఐటియు



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 17 అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు దగ్గర ఈరోజు అనగా 18న శనివారం జరిగే రిలే నిరాహార దీక్షలను అంగన్వాడీ టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు టి.శివరాం,ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సులోచన,సుమలత,రహమద్బి,అంగన్వాడీ వర్కర్లకు పిలుపునిచ్చారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ తిప్పమ్మ కు వినతి పత్రం అందజేశారు.అంగన్వాడి టీచర్లు,యశోద,లక్ష్మీస్వరి, శ్రీలత,షరీఫా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని,వేతనాల పెంపు,గ్రాట్యుటీ అమలు తదితర సమస్యల పరిష్కారం కొరకు అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని,అనేకమార్లు విజ్ఞప్తి చేశామని,మార్చి 23వ తేదీ శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి గారు అంగన్వాడి యూనియన్ లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదని,అక్టోబర్ 9వ తేదీన అధికారులతో జరిగిన చర్చలలో కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం 2023 డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మె చేయాలని సిఐటియు తదితర అనుబంధ అంగన్వాడి యూనియన్ల రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి అన్నారు.కావున డిసెంబర్ 8 నుండి జరిగే నిరవధిక సమ్మె నేపథ్యంలోఈ లోగా వివిధ రూపాలలో ఆందోళనా కార్యక్రమాలు కొనసాగించాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చింది అన్నారు. అందులో భాగంగా జరిగే రిలే నిరాహార దీక్షలలో ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త పాల్గొని రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు.

## వృశ్చిక సంక్రమణం సందర్భంగా సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు.



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 17 విభారె న్యూస్.వృశ్చిక సంక్రమణం18-11-2023, శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ సూర్యనారాయణ స్వామి మూల విరాట్ కు పురుష సూక్త విధాన పూర్వకముగా అరుణ పారాయణం చేత సుగంధ ద్రవ్య జలాభిషేకం నిర్వహించబడును.అనుకున్న పనుల యందు ఆటంకం ఏర్పడుట, మానసికమైన సమస్యలు, భూ సంబందించిన వ్యవహారములు ,పితృదోషముల కొరకు ,అనారోగ్య సమస్యలు ఈ సమస్యలు గలవారు (18-11-2023 నుండి 15-12-2023 వరకు)ఈ నెల రోజులు జరుగు సంకల్పం నందు గోత్ర నామాలు నమోదు చేసుకొనవచ్చును.వృశ్చికరాశి పాదములువిశాఖ నక్షత్రం ఒక పాదం, అనూరాధ నక్షత్రము కు నాలుగు పాదాలు ,జ్యేష్ఠ నక్షత్రానికి నాలుగు పాదాలు మొత్తం తొమ్మిది పాదాలు కలిసి వృశ్చిక రాశి అవుతుంది.పైన తెలిపిన వృశ్చిక రాశి వారు ఈ నెల రోజులు నిత్యం జరుగు అభిషేక, అర్చన హోమమునందు గోత్రనామాలు నమోదు చేసుకోగలరు.నెల రోజుల పూజా రుసుము-516నెల రోజులు పాటు ప్రతి రోజు ఉదయం 7:30 గంటలకు సూర్య పంచాయతన హోమం జరుగును.హోమము నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.హోమ రుసుము-1,500జి. వినయ్ కుమార్ శర్మ 8919495919దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## విజయవాడలో జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయండి : సీపీఐ



కోసిగి,నవంబర్17(విభారె న్యూస్) ఈనెల 20,21 తేదీల్లో విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ సిపిఐ పార్టీ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం. గోపాల్ సహాయ కార్యదర్శి ఓంకార స్వామి మాట్లాడుతూ విజయవాడలో జరగబోయే దీక్షకు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అలాగే కోసిగి మండలంలో కరువు పరిస్థితులు దారుణంగా ఉందని అయితే వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి సంబంధించిన విషయాలను మరియు కరువు పరిస్థితులను నిపుణుల పరిశీలించి కరువు అంచన వేసేందుకు కేంద్ర బృందాలను ఆహ్వానించలేదని వారు అవేదన వ్యక్తం చేశారు. కోసిగి మండలంలో ఆయకట్టు భూములకు సాగునీరు లేక వేలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలు చేతికి రాక అప్పుల పాలైనారు. కావున నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం 50 వేల నుండి లక్ష వరకు పరిహారం రైతులకు ఇవ్వాలని పంటపై ఈక్రాప్ కింద నమోదైన పంటలకు బీమా ఇన్సూరెన్స్ కల్పించాలని కరిఫ్ సీజన్ లో బ్యాంకులో తీసుకున్న అప్పులు రెండు లక్షల వరకు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో వలసలు నివారించి ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించి రోజుకి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, సంవత్సరానికి ఒకరికి 200 రోజుల పని దినాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈరన్న, నరసింహులు, ఆచారి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెలిచాక ఎట్టి పరిస్థితుల్లో ఒకటిన్నర సెంటు ఇచ్చి తీరుతాం....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 17 శుక్రవారం ప్యాపిలి లో విలేఖర్ల సమావేశంలో ఒకటిన్నర సెంటు స్థలం పై ఇన్ని పట్టాలు ఎలా ఇస్తారన్నా ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసున్న వ్యాఖ్యలపై డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ. మేము మా కుటుంబంతో కలిసి ఒకటిన్నర సెంటు స్థలం తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం వచ్చి , డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ గెలిచిన వెంటనే ఇవ్వాలని నిర్ణయించుకున్న తరువాతనే ప్రకటించడం జరిగిందనీ అన్నారు. గతంలో నాయకుల అండతో కేవలం డోన్ పట్టణంలోనే 5వేల పట్టాలు ఇవ్వడం జరిగిందని. డోన్ నియోజకవర్గ ప్రజలు ఆర్థికమంత్రి బుగ్గన ను, అయిన చెప్పే మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, చేతనైతే వారి ప్రభుత్వం ఉంది ఇవ్వాలి కానీ, ఇచ్చే వారని ఇవ్వకుండా చేయుటకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. డోన్, ప్యాపిలి లో వేసిన రోడ్డులో డివైడర్ లు పెద్దగా వేసి చిరు వ్యాపారస్తులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారని, బేతంచేర్లలో బుగ్గన మరియు వారి బంధువుల ఆస్తులు ఉన్నాయని రోడ్డు వెడల్పు తగ్గించి డివైడర్ ను చిన్నగా వేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మా తాత శేషారెడ్డి హైస్కూల్ ను దానంగా ఇచ్చాడని చెప్పి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బేతంచెర్లలోని శేషారెడ్డి హైస్కూల్ ఎడెడ్ నుండి వెనక్కి తీసుకున్నా నిజం కాదా... దీనికి ఇంత వరకు సమాధానం లేదని డోన్ నియోజకవర్గ ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి సుంకయ్య గారు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్ యాదవ్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెద్దాపూజర్ల ప్రసాద్ రెడ్డి,పోతిరెడ్డి రజని, నంద్యాల జిల్లా మైనారిటీ కమిటి ప్రధాన కార్యదర్శి ఖాజా పీరా, బీసీ సెల్ కమిటీ నాయకులు నాగేంద్ర , గండికోట రామాంజినేయులు,మల్లికార్జున, కొంగనపల్లి మధు, బాలిరెడ్డి,మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు లేవు.. ఉద్యోగాలు లేవు...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 17 శుక్రవారం బాబు షూరిటీ - భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమం ప్యాపిలి పట్టణం , 4వ వార్డు నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి టిడిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా వైసిపి పాలనలో పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నాయని , గత టిడిపి ప్రభుత్వంలో ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి సుంకయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్ యాదవ్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెద్దాపూజర్ల ప్రసాద్ రెడ్డి,పోతిరెడ్డి రజని, నంద్యాల జిల్లా మైనారిటీ కమిటి ప్రధాన కార్యదర్శి ఖాజా పీరా, బీసీ సెల్ కమిటీ నాయకులు నాగేంద్ర, రామాంజినేయులు,మల్లికార్జున, కొంగనపల్లి మధు, బాలిరెడ్డి,మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ సోషల్ మీడియా విభాగ ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మిగనూరు టౌన్,నవంబర్ 17,ఈ నెల 21వ తేదీన (మంగళవారం) కర్నూలు లో హోటల్ సూరజ్ గ్రాండ్ నందు ఏర్పాటు చేసిన కర్నూలు జిల్లా వైస్సార్సీపీ సోషల్ మీడియా విభాగ ఆత్మీయ సమావేశానికి ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని ఆయన స్వగృహం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు కలిసి ఆహ్వానించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం కరపత్రాలను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఇంద్రసేన రెడ్డి , కో కన్వీనర్ మధుశేఖర్ , ఎమ్మిగనూరు అసెంబ్లీ కన్వీనర్ మన్సూర్ బాష, పట్టణ, మండల కన్వీనర్లు రవికుమార్, షరీఫ్, ఆసీఫ్, కో కన్వీనర్లు కళ్యాణ్, వీవేక్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరైన దామోదరం రాధాకృష్ణమూర్తి.

కోడుమూరు నవంబర్ 17 విభారె న్యూస్.కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మాజీ మంత్రి, మాజీ ఉమ్మడి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు విహెచ్ గా సుపరిచితులైన హనుమంతరావు హైద్రాబాద్ లోని తన స్వగృహంలో16.11.2023వతేదీగురువారంచేసిన సత్యనారాయణ వ్రతానికి కొద్ది మంది సన్నిహితులను ఆహ్వానించి వ్రతాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, కోడుమూరు నిజాజకవర్గ నఇంచార్జ దామోదరం రాధాకృష్ణ మూర్తి హాజరై పెద్దయన అందించిన అతిద్యాన్ని, అభిమానాన్ని అందుకోవటం జరిగింది.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**